The credit for highlighting the need to attend to the grievance redressal on priority in Andhra Pradesh should go to Sri N T Rama Rao, who in his own style converted this useful endeavour into a PR exercise. His statement that he would give house site pattas to poor within an hour after asking drew long que at his residence. His announcement that the officer receiving the grievance should mark the date of possible disposal on all petitions received by him and follow it up to conclusion was ignored by officialdom. He launched, "Prajala Mungita Palana" scheme in Srikakulam District by taking the entire Secretariat with him on tour. Not much could be achieved as a result of the exercise. The Chief Minister rounded it off by inviting himself to lunch at a poor tribal hut and eat there in the full glare of the media.

## PRAJALA VADDAKU PALANA

Soon after Sri N Chandra Babu Naidu took over as Chief Minister succeeding N T Rama Rao, he decided to continue the programme of going to the people to find out their grievances. He, however, made some changes such as dropping the Secretariat accompaniment. He affected a slight change in the name also. The programme then snow balled into a gigantic media exercise culminating in his party's victory in Lok Sabha Polls. Any way, the Chief Minister was successful in arousing the people from apathy and whipping up their aspirations. The huge inflow of as many as 4 lakh petitions reflect this. Ministers, MPs, MLAs and officials were made to go to people and face them. The CM himself crisis crossed rural Andhra flying across in a helicopter reaching out to people. Against tidal wave of people's aspirations, he could offer in addition to processing of petitions a soothing medication of 'shramadan' programme of 'aided self help', for rural reconstruction. The paper on the State's finances brought out by his government with disarming frankness has dampened the people's enthusiasm a little. It paved way for the birth a revolutionary programme named 'Janma Bhoomi' for fulfillment of hopes and aspirations of people for a better life.

## IN OTHER STATES

The activity of going to the people is not peculiar to Andhra Pradesh state. Politicians would never let go an opportunity to mimic a populist measure. Devegouda, Former Indian Prime Minister used to hold "Janata Darshan" at Delhi as he was used to do at Bangalore when he was the CM. It is unfortunate that some treat this as a populist measure or a PR exercise

little knowing that such action will only be counter productive. Eccentricity is not lacking in some quarters. This is evident by the fact that the Chief Minister of a State tried to do haircut himself to a boy during his visit to a village. Either he could not find someone to do the job or he could not find something better to do.

## ANATOMY OF GRIEVANCE

Against this background, it is worth while to understand the nature and genesis of a grievance. It may be a felt-need (like the need for employment) or a want (request for a transfer) or a desire (seeking promotion). Grievances are essentially individual but they soon assume a community face to become a public grievance. Getting water from distance is a grievance felt by the families in a village on individual basis. As it applies equally to all, it has become a felt-need of the people and transformed itself into a public grievance.

## GERMINATION

Grievances arise mainly due to the red tape, inefficiency, corruption and nepotism of those in charge of administration both at the official and political end. They can be the result of either an unsound policy or programme or of faulty implementation of a sound policy. Grievances may be caused by sound administration of a sound policy also as in the cause of displacement of people from subergible areas when a dam is being constructed. They can also be caused by natural calamities or by unforeseen happenings. Curiously, some of the grievances can be problems of growth, as Danial Lerner puts it. People for generations, were not aware of what a good life looked life. They knew not how to achieve it. Once they had a taste of development they wanted more of it. Not only that, now, they begin to discern also. When there is no road, people suffered it silently for centuries. But when a metal road is laid, they demand a black-top road; then, a double lane one and so on. This is a desirable fall out of PR communication and development environment.

## VILLAIN OF THE PEACE

Communication creates awareness of development and of the means by which it can be achieved. It also motivates people by informing them about what happened in other places. It guides them through the action programme in achieving what they aspire for. One of the responsibilities of PR is to provide the feedback which is also a key to grievance redressal. Finally, the evaluation of what was achieved would follow so that better planning and implementation might ensure next time.

## PR CAN ALSO GERMINATE GRIEVANCE

In fact, in many cases, PR is the villain of the peace. Any programme to be a success should be given the back up of publicity. What a PR person should aim at is to inform the citizenry. As a leading PR counsellor, Fred Mervin said Public Relations in government parlance implies informing of the citizenry. Such information should enable them understand the policies of the government, help them in their relations with government and in deriving the benefit intended from its policies. People should be educated not only on the advantages of suggested behavioural pattern but also on the modalities involved. For example, a parent may be convinced of the need to get his child immunized but he may not know how to go about it. If he is informed that he can get his child immunized at the primary health centre free of charge, he may feel enthused to get it done on schedule.

But unfortunately, the current day PR communication, in many cases is loaded with the glory of the powers that be, causing drought of publicity amidst a flood of propaganda If the information gap in the minds of people is removed, many grievances subside automatically.

## DEFINITION OF PR

It is an irony that many leading PR writers failed to elaborate on the role of PR communication in development. This is because they all hail from developed countries like USA and UK. The PR task there is concerned with market promotion. But in developing countries the position is different. PR has to act as a catalyst for growth. Designed by local experts blindly on the model of PR, the syllabi for PR courses in our country lack the needed stress on this important arm of PR.

Similarly, the aspect of public grievances redressal does not figure at all in PR courses. There is, ofcourse, the feedback part of it. But the feedback in PR is limited to the practical difficulties that arise in the course of the grounding of PR plan or a policy of the government. The Information and Public Relations Department in Andhra Pradesh proved a path breaker in this respect by insisting on feedback reports with expanded content reflecting the grievances of the people.

## PR PUBLICS

Public does not mean general public in Public Relations. It has a specific connotation. It may mean those affected by the organization. Cement dust flies and envelopes the houses in the vicinity of a cement

factory. People in that vicinity are affected by it and form its 'public' for purposes of fighting for relief from dust. This has a bearing on the subject of grievances.

## PR THE RIGHT TOOL

PR is the right tool in helping the cause of grievance redressal When the scheme of 'Rs.2/- kilo Rice' was introduced during the first stint of NTR Ministry in Andhra Pradesh state, the policy was that the entire quota for the month had to be lifted by the card holder at one stroke. Obviously, this was framed with a view to facilitate accounting and inspection overlooking the consumer convenience. The consumer who is expected to be below the poverty line cannot hope to mobilise the total amount needed for monthly quota at one stretch. This difficulty was voided by some in the press which was promptly taken up by the PR with the relevant authorities and an amendment was issued permitted lifting of quota by the consumer in any number of instalments.

## PR A DIRECTION BOARD

PR person does not have the financial allocations or administrative arm to redress grievances. But he can guide people to right quarters in their quest for solutions. It can also take up select issues with concerned authorities and follow it up to conclusion. It can crate an awareness in the grieving public about where to knock. It can also alert the concerned authorities on the problem so that they can move with alacrity to find a solution. Above all, the PR works as a shock absorber to government providing ventilation of public grievances.

## PRAJALA VADDAKU PALANA / JANMA BHOOMI

PR has a special role to play with regard to schemes like Prajala Vaddaku Palana (Government at the door step of people) and Janma Bhoomi (Aided self-help). First, it creates an awareness of what is going on so that those that they have been nursing a grievance would become aware of the opportunity available to them to ventilate it. It can enlighten the people of the possible chances of encountering higher ups by notifying the dates of meetings in the village, in which the VIPs are expected to participate. Sometimes, the VIP makes it a 'surprise' visit. With the entire paraphernalia following him and the policy wireless set monitoring his movements, the element of surprise becomes a casualty. Such combination of meeting the people (which needs wide publicity) and surprise inspection (which cherishes secrecy) are incompatible and ill-conceived in terms of PR.

At the end of the meeting in PVP campaign, PR can highlight the people's response in the media so that those in other places make bold to follow it. It can publicize the positive results to enthuse those that take pessimistic view of such schemes.

PR can also undertake evaluation to assess the impact created and also to determine whether the impact was in the right direction.

## SOME USEFUL TIPS

Given below are some tips for individual officials who deal with grievances:

1. Keep your eyes and ears open. Talk to the affected always directly without a middleman. Whether you can help him or not is a moot point. Dialogue with the people will help you by way of a feedback from the field.

2. Keep no tendency. Your work is half done. You have to clean the mess any way. If you keep no tendency would not crate a mess for your successor.

3. Use PR only as an instrument and not as an ornament. To be fruitful, it should be administered in correct doses. It is like your chappals. Even a right person who can afford a large size boot has to wear only that which fits his foot. Nor, one can effect savings by opting for smaller sizes like children's shoes. Your option is limited to wearing the right size.

4. Identify your target groups, formulate your messages to them, select the right media mix, ensure coverage of the maximum number possible in the group, keep an eye on feedback, follow up and evaluation.

5. Make it a point to receive visitors during fixed hours. Spend the minimum time on pleasantries. Make the visitor feel at home and help him to open up. At the same time, let him not feel ignored or slighted by casual behaviour.

6. Smile is the best weapon in PR arsenal. Do not overdo it lest your visitor should feel offended. Also be careful not to sport a smiling countenance when your visitor pours out his problems. He may mistake your PR smile for a sadist streak and nurse a fresh grievance against you that their difficulties have become a looting matter for you.

7. When you are going on camp, as part of 'Prajala Vaddaku Palana' get the dates and places of your visit well publicized. Local cable TV operator maybe of use.

8. Never say no to anyone. Nor give false hopes. If there are no difficulties by way of finances or rules, explain it. If the case is genuine, write to higher ups for relaxation or amendment of rules or for additional provision, making out a case. If you can create confidence in people that you have a helping nature, the attack of the affected will lose its teeth.

To be frank, grievances galore is a sad reflection on the efficiency of the administrator. Remember that you have to clear up the mess whether it is of your own creation or an inheritance Have the will to be helpful. You will find a way to help.

Delegate authority where permissible. But when it comes to PR, there are many things one has to do himself. "Sapatu" (food) and "Santakam" (signature) know no delegation. So also the smile.

# జన్మభూమి కార్యక్రమము

## సమాచారము, పౌర సంబంధాలు మరియు ఫిర్యాదుల పరిష్కారము

## (JANMABHOOMI PROGRAMME)

ఆదర్శ సమాజ సంస్థాపనకోసం ప్రజలే సూత్రధారులై భాగస్వాములై స్వయంగా నిర్వహించుకొనే వినూత్న భాగస్వామ్య అభివృద్ధి ప్రక్రియ జన్మభూమి. ప్రజల భాగస్వామ్యం, సమానత్వం, పారదర్శకత, జవాబుదారితనం, సరికొత్త పరిష్కారాల అన్వేషణ, ఎడతెగని కృషి, వంటి సూత్రాలను రూపొందించటం వలన నిరంతర ఆర్థికాభివృద్ధికి, అని వర్గాల ప్రజల జీవన విధానం మెరుగు పడటానికి దోహదం చేస్తుంది. కాలపరీక్షకు తట్టుకోని నిలచిన, త్యాగశీలం, శ్రద్ధ, నిజాయితీ, స్వయం సహాయ, ఆత్మగౌరవం, విశిష్ట ప్రమాణాల అన్వేషణ, సాఫల్య తృప్తి విలువలను స్వీకరించి, రాష్ట్రంలోని ప్రతి పురుషుడు, మహిళలు, పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం దీనిలక్ష్యం.

జన్మభూమి విలువలు, సూత్రాలను అమలు పరచటం కొరకు ఈ క్రింది మౌలిక అంశాలను గుర్తించడమయింది.

1. సామాజిక పనులు
2. ప్రాథమిక పనులు
3. ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం
4. పర్యావరణ సంరక్షణ
5. బాధ్యతాయుత పరిపాలన

ప్రతి త్రైమాసికంలో జరిగే జన్మభూమి రౌండు అని పిలిచే వారోత్సవాల కార్యక్రమంలో మౌలిక అంశాలలో జరిగే ప్రచార కార్యక్రమాలలో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు పాలుపంచుకుని, ప్రజల ప్రధాన అభివృద్ధి విధానాన్ని ఏకీకృతం చేయాల్సి వుంటుంది. అట్టి ప్రతి రౌండులోనూ జన్మభూమి ఆశయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడమవుతుంది.

నివాస ప్రాంతం లేదా పట్టణ మురికివాడలను ఒక యూనిటుగా తీసుకొని మౌలిక అంశాలకు సామాజిక అభివృద్ధి ప్రణాళికను తయారు చేయడమవుతుంది. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభల ఆమోదంతో నివాస స్థాయి సంఘం, స్థాయి సంఘ ఆమోదంతో నైబర్ హుడ్ కమిటీ అట్టి ప్రణాళికలను తయారు చేయాలి. ప్రణాళికల ఏకీకరణకు గ్రామపంచాయితీ, లేదా మునిసిపలు వార్డు యూనిటుగా వుండాలి.

## సామాజికపనులు :

పేర్కొన్న స్వభావం కలిగిన అన్ని పనులు, కొంత విలువ వరకు ఏవిధమైన మధ్యవర్తులు లేకుండ ప్రజలు తమంతట తామే చేపట్టాల్సి వుంటుంది. అట్టి పనులను నిర్వహించటానికి ఇంజనీరింగు శాఖలు తగిన నియమములను రూపొందించాలి మరియు అనుసరించ వలసిన కార్య విధానాలను తయారుచేయాలి.

అన్ని సామాజిక పనులు ప్రజలకు ప్రాధమిక కనీస అవసరాలను కల్పించాలి. సామాజిక పనులను ఈ క్రింది మూడు వర్గాలుగా విభజించాలి. 1. ప్రాధాన్యత 2. అనుమతించ దగినవి 3. నియంత్రితము.

ప్రాధాన్యత వర్గం విషయంలో ప్రజల విరాళం కనీసం 30 శాతం వుండాలి. అయితే, యస్.సి./యస్.టి. ప్రాంతాలు, యం.ఎ.డి.ఎ. ప్రాంతాలు, పట్టణ మురికి వాడలలో, ప్రజల విరాళాన్ని 30 శాతం బదులు 15 శాతం పరిమితం చేయడమయింది. రోడ్లు, కాలువలు, డ్రయిన్లు మొదలైన క్రొత్త ఆస్తుల ఏర్పాటులో మట్టిపనులకు 50 : 50 నిష్పత్తిలో చెల్లించాల్సి వుంటుంది. మట్టిపని అనగా రవాణా మరియు గట్టిపరచడం చేరివుంటుంది. నీటి వినియోగదారుల సంఘాలు లేదా ఆయకట్టు దారుల కమిటీ ద్వారా చేపట్టబడిన సాగునీటి విధానాల నిర్వహణలో మట్టి పనులకు తప్ప సామాజిక పనుల నిర్వహణలో మట్టి పనులకు చెల్లింపు చేయబడదు.

అనుమతించదగిన వర్గం విషయంలో ప్రభుత్వ వాటాను 50 శాతంకు పరిమితం చేయడమయింది. అయితే, నిర్వహణ పనులకు సంబంధించిన విషయంలో మట్టి పనులకు ఎట్టి చెల్లింపు చేయడం జరగదు. అనుమతించదగు వర్గంలో చేర్చిన అన్ని పనులకు యస్.సి. / యస్.టి. ప్రాంతాలు, యం.ఎ.డి.ఎ. ప్రాంతాలు, పట్టణ మురికి వాడలలో ప్రజల విరాళాలను 50 శాతంబదులుగా 25 శాతానికి పరిమితం చేయాలి.

నియంత్రిత వర్గంలోని పనులకు ప్రభుత్వం నుండి ప్రత్యామ్నాయ నిధులు సమకూర్చబడవు. ఈ పనులను ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టాల్సి వుంటుంది.

గిరిజన ఉపప్రణాళిక ప్రాతాంలలోని అన్ని సామాజిక పనులను ఏ పథకం క్రింద పనిని మంజూరు చేసినప్పటికి, సామాజిక పని ఏ వర్గానికి సంబంధించినప్పటికీ, ప్రజల విరాళాలు తప్పని సరి కాకుండా చేపట్టాలి.

కేంద్ర ప్రతిపాదిత పథకాలకు మార్గదర్శక సూత్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఖచ్చితంగా అనుసరించాలి. సంబంధిత కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద కేంద్ర ప్రభుత్వము నిర్దేశించిన సూత్రాలను సామాజిక పనులు మంజూరు చేసే సమయంలో అనుసరించాలి.

## స్థానికసంస్థలపాత్ర :

గ్రామ సభలలో సేకరించే సామాజిక పనులకు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను సంబంధిత నోడలు అధికారులు పరిశీలన మరియు ఆమోదము కొరకు గ్రామ పంచాయతీ, మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు సమక్షంలో వుంచాలి. వారి సంబంధిత సాధారణ నిధులు వివిధ పథకాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి అందే నిధుల నుండే వాటికి ఆమోదం ఇవ్వాలి.

పట్టణ మురికివాడల వర్గాల నుండి అందే సామాజిక పనుల ప్రతిపాదనలను నైబర్‌హుడ్ కమిటీలు ఏకీకృతం చేసి, కమ్యూనిటి సూక్ష్మ ప్రణాళికలుగా ఆమోదించాలి. నైబరు హుడ్ కమిటీల సామాజిక సూక్ష్మ ప్రణాళికలను మునిసిపలు పట్టణ స్థాయిలో సామాజిక అభివృద్ధి సొసైటీ ఏకీకృతం చేయాలి. సూక్ష్మ ప్రణాళికలన్నిటిని పరిమిత ఆమోదం కొరకు నోడలు అధికారి మునిసిపలు కౌన్సిలు ముందు వుంచాలి. వారు ఆమోదించిన తరువాత కలెక్టరు మరియు చైర్మన్, జిల్లా పట్టణాభివృద్ధి ఏజన్సీ వారి ఆమోదం, నిధుల విడుదల కొరకు పంపాలి.

## పరిపాలక మంజూరు :

స్థానిక సంస్థలు మంజూరు చేయని అన్ని సామాజిక పనులను జిల్లా కలెక్టర్లు మాత్రమే మంజూరు చేయాలి. రూ. 5 లక్షలు వరకు వ్యయం కాగల సామాజిక పనులన్నిటికీ జిల్లా కలెక్టర్లు పరిపాలనా మంజూరును ఇస్తారు. రూ. 2 లక్షల విలువ గల పనులను మంజూరు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్లు తన క్రింది అధికార్లకు ఇవ్వవచ్చును. అయితే, మార్గదర్శక సూత్రాలను పాటించేటట్లు చూసే బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉంటుంది. రూ. 5 లక్షలకు పైబడి, రూ. 50 లక్షలకు లోబడి వ్యయం కాగల పనులను జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి చైర్మనుతో సంప్రదించి, వారి ఆమోదంతో జిల్లా కలెక్టర్లు పరిపాలనా మంజూరును ఇస్తారు. రూ. 50 లక్షలకు పైబడిన వ్యయం కాగల పనులు అన్నింటిని ప్రభుత్వం సంబంధిత పరిపాలనా శాఖ ద్వారా మంజూరు చేస్తుంది.

## సాంకేతిక మంజూరు :

సవివరమైన అంచనాలు రూపొందించకుండా, సంబంధిత అధికారి నుండి సాంకేతిక మంజూరును పొందకుండా మరియు ప్రజా విరాళాలు సమీకరణకోసం తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోకుండా ఎటువంటి సామాజిక పనిని ప్రారంభించకూడదు. రూ. 2 లక్షలకు లోబడిన వ్యయంకాగల పనులకు సాంకేతిక మంజూరును డెప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇస్తారు. రూ. 2 లక్షలకు పైబడి, రూ. 5 లక్షలకు లోబడిన వ్యయం కాగల పనులకు సాంకేతిక మంజూరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇస్తారు. పంచాయితీరాజ్ ఇంజనీరింగు శాఖలకు సంబంధించి, రూ. 5 లక్షలకు పైబడి, రూ. 20 లక్షలకు లోబడిన వ్యయం కాగల పనులన్నింటికి సాంకేతిక మంజూరును సూపరింటెన్‌డింగు ఇంజనీరు ఇస్తారు. సాగునీరు, ప్రజారోగ్య ఇంజనీరింగు మరియు రోడ్లు, భవనాల విభాగాలలో రూ. 50 లక్షల వరకు వ్యయం కాగల పనులకు సూపరింటెన్‌డింగు ఇంజనీర్లు సాంకేతిక మంజూర్లను ఇవ్వవచ్చును.

## స్వల్ప పర్యవేక్షక ఛార్జీలను మినహాయించడం :

సామాజిక పనులపై స్వల్ప పర్యవేక్షక ఛార్జీలు, సెంటేజి ఛార్జీలను విధించడం జరుగదు. ఈ పనులను ఇ.యం.డి., యఫ్.యస్.డి., తదితర రిటెన్షన్ ఛార్జీల విధింపు నుండి కూడా మినహాయించడమవుతుంది. నిర్వహించే సామాజిక పనుల ద్వారా నిర్వహణదారుకు ఎటువంటి ప్రత్యక్ష ఆదాయం చేకూరదు.

## స్వయం సహాయ బృందాలకు పనులు అప్పగించడం :

సామాజిక పనుల నిర్వహణ బాధ్యతను జనవాసాల స్థాయి సంఘం / నైబర్‌హుడ్ సంఘానికి అప్పగించడమవుతుంది. ఈ సంఘాలు పనిని నిర్వహించేందుకు కొంతమందిగల ఒక గ్రూపు వ్యక్తులను ఎంపిక చేస్తాయి. ఒకే దాత మొత్తం ప్రజా విరాళాన్ని ఇచ్చినప్పటికి, నిర్వహణ సంస్థ హెచ్.యల్.సి. / యన్.హెచ్.సి. లే వుంటాయి. ఈ హెచ్.యల్.సి. / యన్.హెచ్.సి. ఆ పనిని నిర్వహించేందుకు సంబంధిత బృందానికి గ్రూపు నాయకుని అధ్యక్షతన గల ఏదైనా స్వయం సహాయ బృందాలలో ఒక బృందం లబ్ధిదారులను సాధారణంగా నామినేటు చేస్తుంది. అట్టి బృందం ఒప్పందం కుదుర్చుకొనేందుకు ఒక బృందం నాయకుని ఎంపిక చేస్తుంది. సంబంధిత శాఖలు హెచ్.యల్.సి / యన్.హెచ్.సి. నామినీ తో ఒప్పందాలు కుదుర్చుకొంటాయి. ఈయన బృందం నాయకుడు కావచ్చును లేదా ఒక వ్యక్తి కావచ్చును.

## తనిఖీ చెల్లింపులు :

పనుల నిర్వహణ సంస్థ పనుల తినిఖీ రెగ్యులర్‌గా జరిగేటట్లు చూడాలి. నిర్వహించిన సామాజిక పనులను పక్షంవారీ ప్రాతిపదికపై కొలతుల తనిఖీ కొలతలు వేయాలి.

## పనుల సోషల్ ఆడిట్ :

అమలు చేయబడిన సామాజిక పనులన్నింటినీ సోషల్ ఆడిటుకు సమర్పించాలి. ప్రజల సమాచారార్థం ప్రతి నివాస ప్రదేశం / మురికి వాడ కేంద్రంలో పనుల వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయడమవుతుంది.

## జన్మభూమి నిధి :

ఇప్పటికే ఏర్పాటు చేసిన శ్రమదానం నిధి పేరును జన్మభూమి నిధిగా మార్చడమవుతుంది. శ్రమదానం క్రింద జారీ అయిన ఆదేశాలు వర్తింపు కొనసాగుతుంది. జన్మభూమి నిధి ఏదేని ఇతర స్థాయిలో నిర్వహించడం జరుగదు. జిల్లా స్థాయిలో జన్మభూమి నిధికి సంబంధించిన అకౌంట్లను ప్రధాన ప్రణాళికాధికారి (సి.పి.ఓ) నిర్వహిస్తారు.

## 2. ప్రాథమిక విద్య :

1991 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో అక్షరాస్యతా శాతం 44.1 గా ఉంది. ఇది జాతీయ సగటు 52.1 శాతం కంటే తక్కువగా ఉంది. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడుల కంటే చాలాతక్కువగా ఉంది. దేశంలోని విద్యాపరంగా వెనుకబడిన 9 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా సంస్థలలో విద్యార్థులు అవసరమైన మేరకు చేరటం లేదు. ఎక్కువమంది తమ చదువులను మధ్యలోనే మాని వేస్తున్నారు. మహిళల అక్షరాస్యత శాతం 32.7 గా ఉంది ఇది చాలా తక్కువ. ముఖ్యంగా బలహీన వర్గాలలో చాలా తక్కువ శాతం మంది అక్షరాస్యులు ఉన్నారు. తగినంత అభివృద్ధిని సాధించాలంటే మహిళలలో అక్షరాస్యత చాలా అవసరం అయినప్పటికి గతంలో బాలికల విద్యాభ్యాసం కోసం అవసరమైన మేరకు ప్రాధాన్యత ఇవ్వబడలేదు. ప్రాథమిక పాఠశాలల సంఖ్య 1956-57 సంవత్సరంలో

29132 గా ఉండగా, ఈ సంఖ్య 1994-95 సంవత్సరంలో రెట్టింపుకు అనగా 49153 కు చేరుకున్నప్పటికి, ప్రస్తుతం విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే మానివేసే శాతం 52 వరకు ఉంది. ఇది చాలా నిరుత్సాహకరమైన విషయం.

ప్రాథమిక విద్యకు సంబంధించిన మౌలక అంశాలలో ఈ క్రింది లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశించినట్టి ప్రతి రూపమైన, సమర్థనీయమైన, పుర ప్రభావకమైన కార్యకలాపాలను జన్మభూమి ద్వారా అభివృద్ధి పరచి, అమలు పరచడానికి వీలవుతుంది.

1. స్త్రీ, పురుషుల, సామాజిక గ్రూపులలో విద్యార్థులు పాఠశాలలో చేరడంలోను, మధ్యలోనే తమ చదువులను మాని వేయడంలోను, విద్యాభ్యాస లక్ష్యాన్ని సాధించడంలోను గల వ్యత్యాసాలను 5 కంటే తక్కువ శాతానికి తగ్గించడం.

2. విద్యార్థులందరికి సంబంధించి, మొత్తం మీద ప్రాథమిక విద్యను మధ్యలోనే మానివేసే వారి రేటును 10 కంటే తక్కువ శాతానికి తగ్గించడం.

3. ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికి సంబంధించి, ప్రాథమిక స్థాయిల కంటే కనీసం 25 శాతం మేరకు సగటు లక్ష్యం సాధన స్థాయిలను పెంచడం, ప్రాథమిక అక్షరాస్యత లక్ష్యసాధన జరిగేటట్లు చూడడం, సంఖ్యా వాచకంలో పోటీ తత్వాన్ని తీసుకురావడం, పోటీ తత్వం ఉన్నట్టి ఇతర అంశాలలో కనీసం 40 శాతం మేరకు లక్ష్యాలను సాధించడం.

4. జాతీయ ప్రమాణాలననుసరించి పిల్లలందరికీ ప్రాథమిక విద్యాతరగతులలో (I - V) అంటే సాధ్యమైనచోట ప్రాథమిక పాఠశాలలో లేదా దానికి సమానమైన అనియత విద్య పాఠశాలలో ప్రవేశం కల్పించడం.

## 3. ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం :

ఏదేని సంఘం యొక్క అభివృద్ధి సాంఘిక అభివృద్ధితో (మానవ అభివృద్ధితో) కూడి వుంటుందని ప్రస్తుతం బాగా గుర్తించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితిని పరిశీలించగా, రాష్ట్ర పరిస్థితి అనేక ఇతర రాష్ట్రాలలో పోల్చడానికి అనువుగా లేదని, కొన్ని విషయాలలో జాతీయ సగటుతో కూడా పోల్చడానికి అనువుగా లేదని వెల్లడవుతున్నది.

ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంలో మౌలిక అంశాలుగా ఈ క్రింది విషయాలపై దృష్టి కేంద్రీకరించడమవుతుంది.

1. అందరికీ సమర్థవంతమైన, సులభమైన, అనువైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను, కుటుంబ సంక్షేమ సర్వీసులను కల్పించడం.

2. శిశువులజననం, అభివృద్ధి, పరిరక్షణము పిల్లల హక్కులను అమలు చేయడం.

3. మహిళలకు సమాన హోదా, అవకాశాలను ఇవ్వడం.

ఈ విషయంలో వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేకముగా సవివరమైన క్రియాత్మక మార్గదర్శక సూత్రాలను విడుదల చేస్తుంది. వీటిని ప్రచారము చేయవలెను.

## 4. పర్యావరణ పరిరక్షణ :

పర్యావరణ సమతుల్యం తరుగుదల స్థిరమైన అభివృద్ధికి తీవ్రమైన ఆందోళనగా పరిణమించింది. పెరుగుతున్న ఆరుబయలు వల్ల అటవీ విస్తీర్ణం ఆందోళన కలిగించే రీతిలో క్షీణిస్తుంది. దీని వల్ల తీవ్రమైన వాతావరణ అసమానతలు ఏర్పడుతున్నాయి. గ్రామాలలోను, పట్టణాలలోను సరియైన పారిశుద్ధ్యం లేకపోవడం చేత తీవ్రమైన అనారోగ్యాలు నెలకొంటున్నాయి. మరియు ఇది పర్యావరణ క్షీణతకు దారితీస్తున్నది. పట్టణ మురికివాడల్లో నివసిస్తున్న 63 శాతం ప్రజలు ఆరుబయట ప్రదేశాలలో మలవిసర్జన చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లలో దాదాపు సగం ఇంకా పూడ్చే మరుగు దొడ్లుగనే వున్నాయి.

ఈ క్రింది సమాజస్థాయి కార్యకలాపాలను పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన మౌలికాంశాలుగా చేపట్టడం జరుగుతోంది.

1. పరిశుభ్రమైన, హరిత గ్రామం / పరిశుభ్రమైన హరిత పట్టణ ఉద్యమం.
2. వారపు పారిశుద్ధ్య నిర్వహణ ఉద్యమం.
3. తగిన రకం / స్థానిక పరిస్థితులకు అనువైన వ్యక్తిగత పారిశుద్ధ్య మరుగుదొడ్డి నిర్మాణం.
4. సంస్థలు, ఇళ్లు, బంజరు భూములలోను చెట్లు నాటడం.
5. బయోగ్యాస్, పొగరాని పొయ్యిలు, సౌరశక్తి, గాలి మిల్లులు మున్నగునటువంటి సాంప్రదాయేతర ఇంధన పరికరాలను జనామోదం చేయడం.

## 5. బాధ్యతాయుత పరిపాలన (రెస్పాన్సివ్ గవర్నెన్స్) :

సామాజిక పనులకు సంబంధించినవి మినహా గ్రామ సభలో ప్రజల నుండి అందిన ముఖ్య అవసరాలను మూడు క్యాటగరీలుగ వర్గీకరించడం జరుగుతోంది. అవి వ్యక్తిగత కుటుంబ అవసరాలు (ఐ.యఫ్.యన్), ఆర్థికేతర సమాజ అవసరాలు (యన్.యఫ్.సి.యన్), ఆర్థికమైన సమాజ అవసరాలు (యఫ్.సి.యన్)పై ముఖ్య అవసరాలకు సంబంధించి ప్రజల నుండి అందిన అన్ని విజ్ఞప్తులను ఆ ప్రకారంగా విభజించి, గ్రామ సభలలో హాజరై వున్న సంబంధిత మండల స్థాయి అధికారికి ప్రతి విడుతలోను అందజేయడం జరుగుతోంది.

మండలస్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికార్లందరు నిర్ణీత నమూనాలలో ప్రజలు అడుగుతున్న అవసరాల రిజిష్టర్లను నిర్వహించి, అందిన విజ్ఞప్తులను నివాసం / వార్డువారీగా, గ్రామసభయొక్క ప్రతీ రౌండు తరువాత, వారి రిజిష్టర్లలో నమోదు చేస్తారు. అందిన అట్టి విజ్ఞప్తులన్నింటిని ఒక నెల గరిష్టకాలం లోపల పరిష్కరించటమవుతుంది. పరిష్కారం కోసం జిల్లా / రాష్ట్రస్థాయికి విజ్ఞప్తులు పంపినప్పుడు వాటిని 3 నెలల లోపల పరిష్కరించడం జరుగుతోంది. అవసరమైన చోట, మండల అధికారుల విజ్ఞప్తులను జిల్లాస్థాయి అధికార్లకు పంపిస్తారు. ముఖ్య అవసరాల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో చర్యతీసుకోవలసిన చోట

వారు తిరిగి ప్రభుత్వానికి పంపిస్తారు. ఏదేమైనా, మండలస్థాయి ప్రభుత్వ అధికారులు వారి శాఖలకు సంబంధించిన ముఖ్య అవసరాలు ఈ విషయంలో వారు సంబంధించిన మండల నోడల్ అధికారికి జవాబుదారీ వహిస్తారు. ముఖ్య అవసరాలు తీర్చడంలో సాధించిన ప్రగతిని జన్మభూమికి సంబంధించిన ప్రతి విడుతలోను గ్రామ సభలో సమర్పించే తీసుకున్న చర్య నివేదికలో (ఏ.టి.ఆర్) చేర్చడమవుతోంది.

అన్ని ప్రభుత్వ శాఖలు, సంస్థలు పనిచేయడంలో పారదర్శకత వుంటుంది. ప్రతి పౌరుడు, రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా గోప్యం అని వర్గీకరించబడిన విషయాల్లో తప్ప ప్రభుత్వ శాఖలు, సంస్థల పనితీరుపై సమాచారం తెలుసుకొనే హక్కు కలిగివుంటారు. ఈ విషయంలో అవసరమైన చట్టం చేయడం జరుగుతోంది.

## 1. నైవాసిక స్థాయిలో నైవాసిక స్థాయి కమిటీలు (హెచ్.యల్.సి.)

గ్రామీణ ప్రాంతాలలో నైవాసిక స్థాయి కమిటీల నిర్మాణం ఈ క్రింది విధంగావుంది.

గ్రామపంచాయితీ సర్పంచు ............................................................ ఛైర్మను

మండల పరిషత్తు క్షేత్ర నియోజకవర్గ సభ్యుడు (యం.పి.టి.సి) .................. సభ్యుడు

డ్వాక్రా గ్రూపులీడరు / మహిళ యస్.హెచ్.జి.లు

సి.యం.ఇ.వై. గ్రూపు యొక్క గ్రూపు లీడరు

వాటర్‌షెడ్ అసోసియేషను అధ్యక్షుడు (డబ్ల్యు.ఎ)

నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు (డబ్ల్యు.యు.ఎ)

వన సంరక్షణ సమితి అధ్యక్షుడు (వి.యస్.యస్)

ఇ.ఎ.యస్ / జె.ఆర్.వై. క్రింద వేజ్ సీకర్ల స్వయం

సహాయ గ్రూపుకు చెందిన గ్రూపు లీడరు

గిరిజన ఉప ప్రణాళిక ప్రాంతాలలో ఐ.టి.డి.ఎ. అధ్యక్షుడు

సంబంధిత నైవాసిక ప్రాంత గ్రామపంచాయితీ సభ్యుడు

నైవాసిక ప్రాంతాలలో పని చేస్తున్న ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధి
(ఏదైనా వున్నట్లయితే)

నైవాసిక స్థాయి కమిటి కన్వీనరు, సమన్వయకర్త
(మెంబరు కన్వీనరు) ............................................................ సభ్యుడు కన్వీనరు

## 2. మురికి వాడ స్థాయిలో నైబర్‌హుడ్ కమిటి (యన్.హెచ్.సి.)

పట్టణ మురికివాడలలో నైబర్‌హుడ్ కమిటీ (యన్.హెచ్.సి.) నిర్మాణం ఈ క్రింది విధంగా వుంటుంది.

| | |
|---|---|
| నైబర్‌హుడ్ గ్రూపుల అధ్యక్షుడు | ఛైర్మను |
| రెసిడెంటు కమ్యూనిటి వలంటీర్సు | సభ్యులు |
| మురికివాడలో (ఏదేని పనిచేస్తున్న) ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధి | సభ్యులు |
| మురికివాడలో పనిచేస్తున్న ప్రభుత్వశాఖ / సంస్థల ప్రతినిధులు | సభ్యులు |
| కమ్యూనిటీ ఆర్గనైజరు | సభ్యుడు, సమన్వయకర్త |

## 3. మండలస్థాయి కమిటీ :

మండల స్థాయి కమిటీలో మండల పరిషత్తు అధ్యక్షుడు (యం.పి.పి.), జిల్లా పరిషత్తు ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుడు (జ్.పి.టి.సి), మండ రెవిన్యూ అధికారి, మండల అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి వుంటారు. మండల పరిషత్ అధ్యక్షుడు కమిటీ ఛైర్మను గాను, నోడల్ అధికారి సభ్యుడు, సమన్వయకర్తగాను వుంటారు. రాష్ట్ర శాసనసభ సభ్యులు వారి అధికార పరిధుల్లోనికి వచ్చే అన్ని మండల స్థాయి కమిటీలలోను పదవి రీత్యా సభ్యులుగా వుంటారు. మండల స్థాయి కమిటీ ప్రతినెలకొకసారి సమావేశమై మండలస్థాయిలో జన్మభూమి క్రింద అన్ని మౌలిక కార్యకలాపాల అమలును పర్యవేక్షిస్తుంది.

## 4. మునిసిపలు స్థాయి కమిటీ :

మునిపలు స్థాయి కమిటీలోని సభ్యులుగా మునిసపలు ఛైర్‌పర్సన్ / మేయరు మునిపల్ వైస్ ఛైర్ పర్సన్ / డిప్యూటీ మేయరు ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. నోడలు అధికారి మునిసిపల్ కమిషనరు వుంటారు. మునిపల్ ఛైర్ పర్సన్ / మేయరు ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. నోడలు అధికారి సభ్యుడు - సమన్వయకర్తగా వుంటారు. రాష్ట్ర శాసన సభ్యులు వారి అధికార పరిధుల క్రిందకు వచ్చే అన్ని మున్సిపల్ స్థాయి కమిటీలలోను పదవిరీత్యా సభ్యులుగా వుంటారు. మునిసిపల్ స్థాయి కమిటి ప్రతినెలకొకసారి సమావేశమై పట్టణ ప్రాంతాల్లో జన్మభూమి క్రింద మౌలిక అంశాల కార్యకలాపాల అమలు పర్యవేక్షిస్తుంది.

## జిల్లాస్థాయి :

జిల్లాస్థాయిలో జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి జన్మభూమి క్రింద మౌలిక అంశాల కార్యకలాపాల అమలును పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వేతర సంస్థల పరిశోధన సంస్థల, విశ్వవిద్యాలయాల, ప్రయివేటురంగ ప్రతినిధులను కూడ జిల్లా అభివృద్ధి సమీక్షామండలి సమావేశాలలో / సంప్రదింపులలో పాల్గొనడానికి ఆహ్వానిస్తారు. జిల్లా కలెక్టరు జిల్లా స్థాలిలోని

అన్ని శాఖలకు సమన్వయకర్తగా వ్యవహరించి జన్మభూమి క్రింద అన్ని మౌలిక అంశాల కార్యకలాపాలను రూపొందించడం, అమలు చేయడం, పర్యవేక్షణ లోను బాధ్యత వహిస్తారు. జిల్లాస్థాయి అధికారులందరు జిల్లా కలెక్టరుగారి పర్యవేక్షణలో జన్మభూమి మౌలిక అంశాల అమలును చేపడతారు.

## రాష్ట్రస్థాయి :

రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్రస్థాయిలో జన్మభూమి క్రింద మౌలిక అంశాల కార్యకలాపాల అమలును సమీక్షించి, పర్యవేక్షిస్తుంది. ప్రణాళిక శాఖలో రాష్ట్రస్థాయి పర్యవేక్షణ విభాగం ఈ విషయంలో మంత్రి మండలికి సహాయపడుతుంది.

# సంక్షేమ పథకములు
# (WELFARE SCHEMES)

## ఆదరణ పథకం :

(వెనుకబడిన తరగతుల చేతివృత్తుల వారికి ఆధునిక పనిముట్ల ఋణాలు)

'ఆదరణ' పథకము ద్వారా ఆధునిక చేతిపనిముట్లు మరియు విద్యుత్తుతో పనిచేయు పనిముట్లు వెనుకబడిన తరగతులకు చెందిన వృత్తి పనివారికి అందించి తద్వారా అధిక ఉత్పాదకత, పనివారి శ్రమతగ్గించుట, తయారు చేయువస్తువుల మరియు అందిచే సేవల నాణ్యత పెంచటమే కాకుండా పనిలో ఉపయోగించే పద్ధతులను ఆధునీకరించుట ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు. అధిక ఆదాయము తద్వారా జీవన స్థితిగతుల పెరుగదలయే ఈ పథకము యొక్క అంతిమ లక్ష్యం.

## పథకములు :

వడ్రంగి, మంగలి, వడ్డెర, కుండల తయారి, నగల తయారి, కమ్మరి, కంచరి, చెప్పులు కుట్టుట, వెదురు బుట్టలు అల్లుట, చేనేత, శిల్పాలు చెక్కడం, బట్టలుతకడం, దూదేకడం, గానుగాడటం, మాంసం విక్రయం, పూసలు, దర్జీపని, రంగులు వేయడం మొదలగు వాటికి పనిముట్లకై ఋణసదుపాయము కలిగించుట.

## పథకముల విలువ :

ఎ. రూ. 5,000/- వరకు బ్యాంకులు లేకుండా

బి. రూ. 5,001/- నుండి రూ. 20,000/- వరకు బ్యాంకుల సహాయంతో

సి. గ్రూపు పథకము రూ. 20,000/- నుండి 1,00,000/- వరకు బ్యాంకుల సహాయంతో (ప్రతి రూ. 20,000/-లకు ఒక్కొక్క అభ్యర్ధి విధిగా ఉండవలెను)

| | యూనిట్ విలువ | ఋణసహాయ పట్టిక | | |
|---|---|---|---|---|
| | | లబ్దిదారుని వాటా | ఋణము | సబ్సిడి |
| ఎ. | రూ. 2,500/- వరకు | 10% | 10% | 80% |
| బి. | రూ. 2,501/- నుండి 5,000/- | 10% | 20% | 70% |
| సి. | రూ.5,001/- నుండి 10,000/- (బ్యాంకుల సహాయంతో) | 15% | 35% | 50% |
| డి. | రూ.10,001/- నుండి 20,000/- (బ్యాంకుల సహాయంతో) | 15% | 50% | 35% |
| ఇ. | రూ. 20,001/- నుండి 1,00,000/- (బ్యాంకుల సహాయంతో) | 15% | 50% | 35% |

ధరఖాస్తు ఫారములు మీదగ్గరలో వున్న మండల రెవెన్యూ కార్యాలయంలో మరియు నియోజక వర్గం నోడల్ అధికారి వద్ద ఉచితంగా లభించును. పూర్తిచేసిన ధరఖాస్తును, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘంలో సమర్పించవలెను. అభ్యర్థులు సమర్పించిన ధరఖాస్తులను ఆయా నియోజకవర్గము నోడల్ అధికారుతో కూడిన టీము ద్వారా లబ్ధిదారుల గుర్తింపు చేయబడును.

ఇతర వివరములకు పైన తెలుపబడిన కార్యాలయము లేక సంబంధిత మండ రెవెన్యూ కార్యాలయములో సంప్రదించగలరు.

(గమనిక: రూ. 5,000/- వరకు విలువ ఉన్న పనిముట్లు పొందుటకు తెల్లరంగు రేషన్ కార్డు ఉన్నవారు అర్హులు. కుటుంబ సంవత్సర ఆదాయం రూ.11,000/-లోపు ఉన్నవారు కూడా రూ. 5,000/-లోపు విలువగల యూనిట్లు పొందుటకు అర్హులు. ఈ విషయం బి.సి. వృత్తి పనివారి నోడల్ అధికారి టీమ్ ఆధ్వర్యంలో జరిగే సభలో నిర్ధారించబడును. రూ. 5,000/- లకు మించి విలువ కలిగిన యూనిట్లు పొందుటకు బి.సి. వృత్తి పనివారందరు అర్హులు).

## (ii) స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన

స్వర్ణ జయంతి షహరి రోజ్‌గార్ యోజన భారత ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడిన పేదరిక నిర్మూలన పథకం. ఈ పథకం డిశంబర్ 1997 నుండి దేశంలోని అన్ని పట్టణాలలో అమలులో ఉంది. అంతవరకు అమలులో ఉన్న యు.బి.యస్.పి., ఎన్.ఆర్.వై.,పి.యమ్.ఐ., పి.యమ్.ఇ.పి. పథకాలను కలిపి ఈ యోజన రూపొందించబడింది. దీనికి కావలసిన నిదులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో చేకూర్చును.

### లక్ష్యాలు

పట్టణాలలోని నిరుద్యోగులకు, ఉపాధిలేని లేదా పరిమిత ఉపాది కలిగిన పేద ప్రజలకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి పథకాల ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం ఎస్.జె.ఎస్.ఆర్.వై. ప్రధాన లక్ష్యం.

ప్రజల చొరవ, భాగస్వామ్యాలతో స్థానిక సంస్థలు, ఇరుగు పొరుగు సంఘాలు, సమాజాభివృద్ధి సంఘాలు వంటి సామాజిక సంస్థలు ఈ యోజనను అమలుపరుస్తాయి. ఈ యోజన మురికి వాడలకే పరిమితం కాక, పట్టణాలలోని పేద ప్రజలందరికీ వర్తిస్తుంది. ఉపాది భౌతిక వసతులు ఏర్పాటుతో పాటు ఆరోగ్యం, విద్య, సంక్షేమం లాంటి సమస్త సామాజికరంగసేవలను వివిధ పథకాల ద్వారా వివిధ శాఖల సమన్వయ, సహకారాలతో సమకూర్చడం ఈ యోజన ముఖ్య లక్ష్యం.

## (iii) పట్టణ స్వయం ఉపాధి పథకం

స్వయం ఉపాధి పథకం ద్వారా వ్యక్తిగత ఉపాధి, సామూహిక ఉపాధి కల్పించబడుతుంది. వ్యక్తిగత లబ్దిదారులకు వృత్తి, వ్యాపారాలు చేసుకోవడానికి క్రింది విధంగా ఆర్థిక సహాయం కల్పించబడుతుంది.

- వృత్తి లేదా వ్యాపారానికి ఒక యూనిట్ గరిష్ఠ పరిమితి రూ. 50,000/-
- దీనిలో 15 శాతం లేదా రూ. 7,500/- మించకుండా సబ్సిడి.
- మిగిలిన పెట్టుబడి బ్యాంక్‌ల నుండి లోను.
- లబ్ధిదారులు ఒకరి కంటె ఎక్కువ ఉంటే వారి సంఖ్యను బట్టి దామాషా రీతిలో ఆర్థిక సహాయం లభిస్తుంది.
- స్త్రీలు, పురుషులు కలిసి కూడా సంయుక్తంగా యూనిట్‌ను పెట్టవచ్చు.

## (iv) పట్టణ మహిళా, శిశు అభివృద్ధి పథకం (డ్వాక్వా)

ఈ పథకం ప్రకారం పది మంది పట్టణ పేద మహిళలు డ్వాక్వా గ్రూపుగా ఏర్పడాలి. సరియైన ప్రాజెక్టును ఎంచుకోవడంలో జాగ్రత్త వహించాలి. స్వయం ఉపాధికై డ్వాక్వా గ్రూపుకు ఆర్థిక సహాయం క్రింద విధంగా అందజేయబడుతుంది.

- ప్రాజెక్టు ఖర్చులో 1లక్షా 25 వేల రూపాయలు లేదా 50 శాతం వరకు సబ్సిడి.
- 5 శాతం ప్రాజెక్టు ఖర్చు డ్వాక్వా గ్రూపుచే మార్జిన్ మనీగా పెట్టుబడి.
- మిగిలిన పెట్టుబడి బ్యాంక్‌ల నుండి లోను.

## పథకానికి అర్హులు

- దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారు.
- కనీసం మూడు సంవత్సరాలుగా అ పట్టణంలో నివాసం ఉంటున్నవారు.
- ఏ బ్యాంకు లేదా సంస్థకు ఋణగ్రస్థులుగా లేనివారు.
- తొమ్మిదవ తరగతి వరకు చదువుకున్నవారు.

లబ్ధిదారుల ఎంపికలో 30 శాతం తగ్గకుండా మహిళలకు, జనాభా నిష్పత్తి ప్రకారం హరిజన, గిరిజనులకు 3 శాతం వికలాంగులకు ప్రాతినిధ్యం ఇవ్వాలి.

## (v) అపద్బంధు స్కీము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ది న్యూ ఇండియా ఎష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ దారిద్రరేఖకు దిగువ నున్న కుటుంబాలకు చెందిన వ్యక్తుల కోసం ప్రారంభించినది వ్యక్తిగత ప్రమాదభీమా పథకము. 5 నుండి 69 సం.ల మధ్య వయస్సులో ఉండి, కుటుంబపు సంవత్సర ఆదాయం రూ. 11,000/- లేదా అంతకు తక్కువ ఉండిన వారు ఈ భీమా పథకం పరిదిలోకి వస్తారు. భీమా వివరాలు ఈ క్రింద పొందు పరచిన విధంగా ఉంటాయి.

| వర్గం | వయస్సు | భీమా సంరక్షణ వర్తించే వారి సంఖ్య | తలసరి భీమా మొత్తం రూ.లలో |
|---|---|---|---|
| ఎ. | 5 సం.ల నుండి 17 సం.లు | 52,00,000 | 50,000 |
| బి. | 18 సం.ల నుండి 69 సం.లు | 1,09,00,000 | 1,00,000 |

ఈ భీమా సంరక్షణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కుటుంబపు సాలుసరి ఆదాయం రూ. 11,000/- లేదా అంతకు తక్కువ ఉన్న వ్యక్తులకు లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన ప్రమాదాలవల్ల ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు ఈ పథకం వర్తిస్తుంది. భీమా సంరక్షణ పరిధిలోకి ఈ క్రింది ప్రమాదాలు వస్తాయి?

1. అగ్నిప్రమాదాలు, పిడుగులు, విధ్యుత్ఘాతాల వల్ల సంభవించే మరణాలు.
2. వందలు, తుఫాన్లు, తీవ్రమైన తుఫాన్లు, నీటి ముంపు మరియు భవనాలు కూలడం వల్ల సంభవించే మరణాలు.
3. పడవ మునక వల్ల మరణాలు.
4. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారిపై దాడులవల్ల సంభవించే మరణాలు.
5. పాము కాటు మరియు క్రూరమృగాల వల్ల సంభవించే మరణాలు.
6. వాహనాల మూలంగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు, ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియాకు అనుమతించినప్పుడు.
7. తీవ్రవాదుల హింసాత్మక చర్యలు, బందిపోట్ల దాడులు, సాయుధ నేరస్థుల చర్యలవల్ల సంభవించే మరణాలు.

పై నుదహరించిన సూచిక కేవలం రేఖాత్మకమైనదీ, సంక్షిప్తమైనదే తప్ప సమగ్రమైనది కాదు.

## నష్టపరిహారం కొరకు ఏ విధంగా ధరఖాస్తు చెయ్యాల్సిన విధము :

పైన చెప్పిన సంరక్షణ పథకం పరిధిలోకి వచ్చే వ్యక్తుల మరణాలు సంభవించినప్పుడు మరణించిన వ్యక్తియొక్క బంధువులు లేదా చట్టబద్ధమైన వారసులు ముందుగా మండల రెవిన్యూ అధికారికి ప్రత్యక్షంగా కానీ లేదా గ్రామ పరిపాలనాధికారి ద్వారా గానీ ఆ మరణం గురించి తెలియచేస్తూ దరఖాస్తు చేసుకోవాలి. మండల రెవిన్యూ అధికారి క్లైం పరిష్కారానికి తగు చర్యలు సత్వరమే తీసుకుంటారు. ఆయన అవసరమైన విచారణలన్నీ నిర్వహించి కావలసిన పత్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపుతారు. జిల్లా కలెక్టరు కార్యాలయం మండల రెవిన్యూ అధికారి నివేదికననుసరించి వివరాలన్నీ సక్రమంగా ఉన్నాయని నిర్ధారించుకున్న అనంతరం నష్ట పరిహారపు మొత్తాన్ని విడుదల చేస్తుంది. నష్ట పరిహారాన్ని విడుదల చేసే అంతిమ అధికారం జిల్లా కలెక్టర్‌గారికి మాత్రమే ఉంది.

నష్ట పరిహారాన్ని అందచేసిన తరువాత జిల్లా కలెక్టర్ నెల్వారీ నివేదికలు, క్లైం పరిష్కారానికి అవసరమైన పత్రాలు ఇతర ఆవశ్యక దస్తావేజులను భీమా కంపెనీ ద్వారా చెల్లింపుకై పంపవలసి ఉంటుంది.

## (vi) బాలజ్యోతి

ఈ పథకం లక్ష్యం

1. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన (To eradicate child labour system)
2. బాలజ్యోతి పాఠశాలల ద్వారా ప్రాథమిక విద్యను కల్పించుట (To provide primary education through Bala Jyothi Schools)

### బాలజ్యోతి పాఠశాల స్థాపించుటకు :

1. 1/2 km దూరంలోపల ప్రభుత్వ పాఠశాల ఉండకూడదు.
2. కనీసం 35 మంది (5 సం.ల నుండి 10 సం.ల లోపు) పిల్లలు బడికి రావడానికి సిద్ధంగా ఉండాలి.
3. బస్తీలో కమ్యూనిటీ హాలు లేకపోతే పాఠశాల కోసం కిరాయి ఇల్ళు తీసుకోవచ్చు.
4. పాఠశాలను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నడపాలి. టీచరుకు నెలకు రూ. 800/- గౌరవ వేతనం ఇవ్వబడుతుంది.
5. ప్రతి 35 మంది పిల్లలకు ఒక టీచరును నియమించవచ్చు.
6. టీచరు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై అదే బస్తీకి చెందినవారై ఉండాలి.
7. బస్తీలో ఖాళీ జాగా ఉంటే జన్మభూమి ద్వారా బాలజ్యోతి ప్రాథమిక పాఠశాల నిర్మించుకోవచ్చు. ప్రస్తుతం బాలజ్యోతిలో 15,000 పిల్లలు చదువుకుంటున్నారు. 290 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. టీచరుకు రూ.800/- గౌరవవేతనం ఇవ్వబడుతుంది. వివరాలకు బాలజ్యోతి, జిల్లాకలెక్టర్ కార్యాలయం, హైద్రాబాద్‌ను సంప్రదించండి.

## (vii) బాలిక సంరక్షణ పథకము (Girl Chid Protection Scheme) :

ఏదో ఒక రూపంలో మన సంఘంలో లింగ విచక్షణ కొనసాగుతూనే ఉంది. కూతురును భారంగా భావించే సమాజ వైఖరిలో ఒక మౌలిక మార్పును తీసుకురావడానికి "బాలికా శిశు సంరక్షణ పథకము" ప్రవేశపెట్టడం జరిగినది. ఈ పథకము క్రింద వారికి వర్తిస్తుంది.

1. ఒకరు లేక ఇద్దరు బాలికలున్న కుటుంబములకు
2. ఇద్దరు బాలికలున్న కుటుంబములో ఒకే బాలికకు.

3. ఒక బాలిక మరియు ఒక బాలుడున్న కుటుంబములో ఒక బాలికకు
4. నమోదు చేయబడిన నాటికి 3 సం.ల లోపు వున్న బాలకకు.
5. కుటుంబ ఆదాయం సం.నికి రూ. 11,850/- లకు తక్కువ వున్నవారు. బాలిక శిశు వయస్సును బట్టి డిపాజిట్ చేయు మొత్తము

| | |
|---|---|
| 0 - 1 సంవత్సరములో నమోదయినట్లైతే | రూ. 3,810-00 |
| 1 - 2 సంవత్సరములో నమోదయినట్లైతే | రూ. 4,250-00 |
| 2 - 3 సంవత్సరములో నమోదయినట్లైతే | రూ. 4,752-00 |

## ఈ పథకములో నిధుల విడుదల పద్ధతి :

| | | |
|---|---|---|
| 1. | ఈ పథకములో బాలికను చేర్చుకున్న తరువాత రాబోయే పుట్టినరోజున డిపాజిట్ చేసిన ఒక సంవత్సరం తర్వాత | రూ. 500-00 |
| 2. | ప్రాథమిక పాఠశాలలో చేరినప్పుడు | రూ. 500-00 |
| 3. | 6వ తరగతిలో చేరినప్పుడు | రూ. 500-00 |
| 4. | 8వ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు 8 సం.ల పాటు సం.రానికి రూ. 1000/- చొప్పున | రూ. 8000/- |
| 5. | 20వ సంతవ్సరము పూర్తి అయిన తర్వాత | రూ. 20,000-00 |
| | మొత్తము | రూ. 29,000-00 |

ఈ పథకములో నమోదు చేసుకొను లబ్ధిదారులు వివరముల కొరకు ఈ క్రింద చిరునామాలో సంప్రదించవలయును. జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ అధికారిణి, గన్‌ఫౌండ్రి, హైద్రాబాద్.

## (viii) ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన

లక్ష్యం :- ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన సూక్ష్మసంస్థల ఏర్పాటు ద్వారా పదిలక్షలకు పైగా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడానికి రూపొందించారు. ఈ పథకం క్రింది వారికి వర్తిస్తుంది.

1. ఆర్థిక సహాయం కోరే ధరఖాస్తుదారు 18 నండి 35 సం.ల వయస్సుకు లోబడి ఉన్నవారే అర్హులు.

2. అర్హత :- మెట్రిక్ (ఉత్తీర్ణులైనా కాకపోయినా) లేదా ఐ.టి.ఐ ఉత్తీర్ణులయిన యువత లేదా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంకేతిక కోర్సుల్లో కనీసం 6 నెలలు కాలవ్యవధికి తక్కువ గాకుండా శిక్షణ పొందిన వ్యక్తి ఈ పథకం క్రింద సహాయం పొందటానికి అర్హులు.

3. నివాసం :- ఈ పథకం క్రింద సహాయం కోరే ధరఖాస్తుదారు ఈ ప్రాంతంలో కనీసం 3 సం.లు శాశ్వతంగా నివసించి ఉండాలి.

4. కుటుంబ ఆదాయం :- సం.నికి రూ.లు. 24,000/- లోపు ఆదాయం కలిగిన కుటుంబంలో నుండి వచ్చిన విద్యావంతులైన నిరుద్యోగ యువత ఈ పథకం క్రింద సహాయం పొందటానికి అర్హత ఉంటుంది.

5. రిజర్వేషన్ :- ఈ లబ్ధిదారుల్లో ఎస్.సి. / ఎస్.టి.లకు 22.5 శాతము ఇతర.బి.సి. లకు 27 శాతము రిజర్వేషన్ కల్పించాలన్నది లక్ష్యం. మహిళలకు, ఇతర బలహీన వర్గాలవారికి ప్రాధాన్యతాపూర్వక సౌకర్యం ఉంది. జిల్లాను ఏకమొత్తంగా (ఒక యూనిట్‌గా) రిజర్వేషన్ శాతాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఈ శ్రేణుల్లో అర్హత కల్గిన లబ్దిదారులు కావలసినంత మంది లభించనప్పుడు సాధారణ శ్రేణి లబ్దిదారులను ఈ పరిధిలోకి తీసుకోవచ్చు.

## కార్యకలాపాలు :

వ్యవసాయ, పారిశ్రామిక, అనుబంధ సేలు, వ్యాపారంగల అన్ని కార్యకలాపాలు స్వయం భరణ శక్తి స్వయం పోషణ శక్తి గల్గిన వాటికి ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం లభిస్తుంది. లబ్దిదారు ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన చట్ట బద్ధమైన ఆమోదాలు ముందు పొంది ఉండాలి. బ్యాంకు బట్వాడాలన్నీ ఈ పరిధిమేరకే వర్తిస్తాయి.

## ఉమ్మడి కార్యకలాపాలు :

సామూహిక కార్యకలాపమనేది విజయానికి ఒక సదవకాశం. అందువల్ల ఇది మార్కెటింగ్ సంబంధాలకు నేపథ్యమద్దతునిస్తుంది. ఇందువల్ల సామూహిక కార్యకలాపాలను ప్రోత్సహించాల్సి ఉంటుంది.

## అప్పు మొత్తం :

ప్రగతిని బట్టి స్వయం భరణ శక్తి, స్వయంపోషణ శక్తికిలోబడి ప్రతి వ్యవస్థాపకునికి రూ.లు 11 లక్షలకు మించకుండా సమ్మిశ్రణ అప్పు (శ్రమమూలధనం 1 అంశకాలిక అప్పు) పొందే ఏర్పాట్లున్నాయి. వ్యవస్థాపకుడు ప్రాజెక్టు వ్యయంపై 5 శాతం ఉపాంతధనం (మార్జిన్‌మని) అందించాలి. ఈ పథకం కింద రూ.లు 95,000/- (రూ.లు 1 లక్ష మార్జిన్ మని రూ.లు 5,000/-) ప్రతి వ్యక్తికి గరిష్ఠ ఋణం లభిస్తుంది.

## ఆర్థిక సహాయం (సబ్సిడీ) :

ప్రభుత్వం నుంచి అందే సహాయం ప్రాజెక్టు వ్యయంలపై 15 శాతం రూ. 7,500/- మించకుండా మూలధన సబ్సిడీ రూపంలో ఉంటుంది. ఈ సబ్సిడీ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు ద్వారా అడ్వాన్సుగా లభ్యమవుతుంది.

## సెక్యూరిటీ (పూచీ) :-

అప్పు ద్వారా లభించిన ఆస్తులను మాత్రమే తనఖా / తాకట్టు / కుదువ పెట్టుట జరుగుతుంది.

## (ix) వికలాంగుల సంక్షేమ శాఖ / వికలాంగుల. సహకార సంస్థ

వికలాంగులనగా, అంగవైకల్యము, అంధులు, మూగ, చెవిటి, బుద్ధిమాంద్యము, బాగైన కుష్ఠురోగి, ఈ దిగువ చూపబడిన వికలాంగులకు మంజూరు చేయబడును.

## ఎ. వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా :

1. వికలాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.
2. అర్హత కలిగిన వికాలంగులకు నిరుద్యోగ భృతి.
3. స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం
4. ట్యూషన్ ఫీజుల చెల్లింపు
5. టైపు మరియు షార్ట్‌హ్యాండ్ శిక్షణా రుసుము చెల్లింపు
6. సంగీత పరికరాలు సరఫరా
7. ఐ.టి.ఐ. పాలిటెక్నిక్ విద్యార్థులకు పుస్తకాలు, మరియు పరికరాల సరఫరా
8. వివాహక ప్రోత్సాహక బహుమతులు.
9. స్వంత వాహనాలకు పెట్రోలు / డీజిల్ పైకం 50 శాతము చెల్లింపు
10. అర్హులైన వికలాంగ విద్యార్థులకు పాఠశాలలో, వసతి గృహములలో చేర్చుకొందురు.

## బి. వికలాంగుల సహకార సంస్థ ద్వారా :

1. అంధులకు చేతికర్రలు, బ్రేయిల్ వ్రాసుకొనుటకు పలకలు, బ్రేయిల్ పుస్తకాలు, టేపురికార్డులు మొదలగునవి సరఫరా.

2. అంగవికలురకు చంక కర్రలు, వీల్‌చైయిర్స్, మూడు చక్రముల రిక్షాలు, కాలిఫర్స్ కృత్రిమ అవయవములు మొదలగునవి సరఫరా

3. బధిరులకు వినికిడికి గాను శ్రవణ యంత్రములు సరఫరా

4. స్వయం ఉపాధికై జాతీయ వికలాంగుల ఆర్థిక సహాయ సంస్థ ద్వారా వికలాంగులకు ఆర్థిక సహాయం రూ. 50,000/- నుండి 5,00,000/-ల వరకు.

## అర్హత :

కనీసం 40 శాతము వికలాంగత్వము కలిగియుండుట, జిల్లా మెడికల్ బోర్డు ద్వారా వికలాంగత్వ ధృవీకరణ పొందవలెను.

यदैव विद्यया करोति श्रध्दयोपनिषदा
तदैव वीर्यवत्तरं भवति

Duty performed
with Knowledge, Faith and Devotion,
becomes really effective

**Dr. MCR Human Resource Development Institute of Andhra Pradesh**
Road No. 25, Jubilee Hills, Hyderabad-500 033. Phone : 3548487, 3543727 Fax : (040)3548887